ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మాజీ ఎమ్మెల్యే రాజయ్య శుభాకాంక్షలు

కవితకు పుష్పగుచ్ఛం ఇస్తున్న రాజయ్య

స్టేషన్ ఘణపూర్, మార్చి 8 : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్సీ కల్వకుంట కవితకు స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో ఎమ్మెల్సీ కవితను మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

రేపు కలెక్టరేట్‌లో మహిళాదినోత్సవం

జనగామ, మార్చి 8(నమస్తే తెలంగాణ) : సృష్టికి మూలం స్త్రీ అని, పురుషులతో సమానంగా మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10న కలెక్టరెట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే, సోమవారం ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ప్రజావాణి తాత్కాలికంగా వాయిదా వేయగా, ఈ సోమవారం నుంచి తిరిగి ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వివరించారు. మండల స్థాయిలో కూడా యథావిధిగా కొనసాగుతుందని ఆయన వెల్లడించారు.

మహిళ లేనిదే మనుగడ లేదు

చినబోయిన రేఖ

జనగామ రూరల్, మార్చి 8 : మహిళ లేనిదే మానవుడి మనుగడ లేదని బీఆర్ఎస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు చినబోయిన రేఖ అన్నారు. శనివారం ఆమె అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆధిపత్యం, అణిచివేతలు, అసమానతలు, సామాజిక లింగ వివక్ష లేని నూతన సమాజ నిర్మాణం కోసం పోరాటం చేస్తామన్నారు. సమాన అవకాశాలు, సాధికారతను సాధించేందుకు మహిళలు ముందుకు నడువాలని సూచించారు. అలాగే, శామీర్‌పేటలో జరిగిన కార్యక్రమంలో జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని కేక్ కట్ చేసి మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న, మహిళా సంఘం నాయకులు అష్జల్‌బీ, వహీదా, లావణ్య, కరుణ పాల్గొన్నారు.

అడిగిన వెంటనే వ్యవసాయ కనెక్షన్లు

జనగామ, మార్చి 8(నమస్తే తెలంగాణ) : రైతులకు ప్రత్యేక కార్యాచరణ కింద యుద్ధప్రాతిపదికన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నామని ట్రాన్స్‌కో జనగామ సర్కిల్ ఎస్ఈ టీ వేణుమాధవ్ తెలిపారు. సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు 91,694 వ్యవసాయ సర్వీసులు ఉండగా, కొత్తగా ఫిబ్రవరి వరకు 2,223 మంజూరు చేశామని పేర్కొన్నారు. 2023తో పోల్చుకుంటే దాదాపు 4.9 శాతం పెరిగిందని తెలిపారు. పంట కోతలు కాగానే ఏప్రిల్, మే, జూన్ నెలలో వ్యవసాయ సర్వీసుల మంజూరు వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్ ద్వారా చేపడుతున్నట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు దరఖాస్తు స్థితిని ఆన్‌లైన్‌లోనే తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

DUPLEX HOUSE FOR SALE

★G+2 New Constructed Duplex House For Sale at Prime Location. Near Hanuman Junction Wgl. Ready to Occupy (Ground Two Car Parking + Single Bed Room, 1&2nd Duplex + Pent House. **Cont: 8985694099.**
NTW-6564

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

పాస్‌పోర్టు పోయినది

★నేను, Sathwika Kodam, D/o Kodam Krishna, R/o H.No. 16-5-110, Peruka-wada, Warangal City & Dist-506002. నేను తేది. 02-03-2025 రోజున మం|| 2 గంటల తరువాత అదాలత్, హన్మకొండ నుండి సుబేదారికి ఆటోలో వెళ్ళే దారిలో నా ఒరిజినల్ **పాస్‌పోర్టు నెం. Y3437537** గలది పోయినది. సెల్: 8008079456.
NTW-000

శ్రీ లక్షిప్రసన్న రియల్ ఎస్టేట్స్

★రామన్నపేట: G+2, 3 బెడ్‌రూమ్స్, 2 సింగిల్ పోర్షన్స్, 2 సింగిల్ బెడ్ రూమ్స్, 204 గజాలు, 80 లక్షలు, G+1, 30 Lakhs, G+2, 2, 20, Co, G+1, 1.50 C 204, 65 Lakhs, 73.18 Lakhs, G+1, 84.45 Lakhs. Cell: 8096104080, 9292104080
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పేరు మార్పు

నా పేరు **లకావత్ శోభ, భర్త: లకావత్ సైదా,** (ఆర్మీ నెం. 2615686N), ఇ.నెం. 6-53, KRK తండా, గుండెపురి గ్రామం, తిరుమలగిరి మండలం, సూర్యపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం. నా పేరు ఇంతకు ముందు **భూక్య శోభ** అని ఉన్నది. ఈ పేరును **లకావత్ శోభ గా** మార్చబడినది. అన్ని రికార్డుల కొరకు.

CHANGE OF NAME & ADDRESS

I, **SWARUPA MUNUKUNTLA D/O JAGANNADHAM,** Nandanam Vill, Inavole Mdl, Hanumakonda, T.G. India. My name and Address Changed from **VEMULA JYOTHI W/O VEMULA RAJU** Residential Address from H.No. 2-27/1, Thirmalapalle, Rayaparthy Mandal Warangal District to **SWARUPA MUNUKUNTLA D/O JAGANNADHAM,** Nandanam Vill, Inavole Mdl, Hanumakonda, T.G. India.

WANTED

★లేడీ టెలికాలర్స్, బ్యాగ్‌రౌండ్ పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857

★AVR ఇన్‌స్టంట్ గులాబ్ జామున్ మిక్స్ మరియు సేమియా పాయసం మిక్స్ (2+1) డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు స్త్రీ & పు. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph: 9618154354.
NT-329867

కమర్షియల్ స్పేస్‌లు అమ్మకం

★ హనుమకొండలో కిరాయిలు వచ్చు 1650, 2500, 6000 Sft. కమర్షియల్ స్పేస్‌లు తక్కువకు అమ్మకానికి కలవు. వెంటనే సంప్ర: సెల్: 9348199922.
NTW-000

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

బచ్చన్నపేటలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి రామారావునాయక్

జనగామ : ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

చిల్పూరు : చిన్నపెండ్యాలలో మహిళలను సన్మానిస్తున్న ఎంపీవో మధుసూదన్‌చారి

రఘునాథపల్లి : మండలంలోని కోమాల్లలో కేక్‌కట్ చేస్తున్న మహిళలు

తరిగొప్పులలో ఎస్సైని సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

ఘనంగా మహిళా దినోత్సవం

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, మార్చి 8 : జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. సమాజంలో సగబాగంకు పైగా ఉన్న మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా వ్యవసాయాధికారి రామారావునాయక్ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లాలోనే బచ్చన్నపేట గ్రామ పంచాయతీని మహిళా ప్రెండ్లీ గ్రామ పంచాయతీగా ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో పంచాయతీ వద్ద మహిళా దినోత్సవం నిర్వహించారు. సీసీలు, అంగన్‌వాడీ టీచర్లు, వీవోఏలను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. బాల్య వివాహాలు, లైంగిక దాడులు, లింగ వివక్ష, సాంఘిక దురాచారాలకు మహిళలు గురి కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలోని అన్ని వర్గాల మహిళలు సంఘటితంగా, సమన్వయంతో పని చేయాలన్నారు. అనంతరం చట్టాలపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, సీసీ విజయలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయ అధికారి కృష్ణకుమారి, అంగన్‌వాడీ టీచర్లు, అశ వర్కర్లు, వీవోఏలు, గ్రామ పంచాయతీ సిబ్బంది మంజుల, అశోక్, మురళి, ఆయా పార్టీల నేతలు పాల్గొన్నారు. అలాగే, ఆలీంపూర్, గోపాల్‌నగర్, కేశిరెడ్డిపల్లి, కొడవటూరు, పోచన్నపేట, నారాయణపూర్, కొన్నె, సాల్వాపూర్, వీఎస్సార్ నగర్, తమ్మడపల్లి, చిన్నరామన్‌చర్ల తదితర పంచాయతీల్లో మహిళా దినోత్సవ గ్రామ సభలు కార్యదర్శుల అధ్యక్షతన నిర్వహించారు. తరిగొప్పుల మండల కేంద్రంలో ఎస్సై శ్రీదేవిని యూనిట్ యూత్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. అలాగే, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మిని శాలువా కప్పి సత్కరించారు. గ్రామ పంచాయతీ తరపున అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, వీవోఏ, గ్రామ పంచాయతీ సిబ్బందిని కార్యదర్శి సన్మానించారు. అలాగే, జనగామలో ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం, వనిత క్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. డాక్టర్ మదంశెట్టి వరూధిని అధ్యక్షతన జరిగిన వేడుకలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ హాజరై మాట్లాడారు. ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి అనూజ, కోశాధికారి తమ్మి స్రవంతి, మాడిశెట్టి కళావతి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు, కోశాధికారి బేజుగం భిక్షపతి, రీజియన్ చైర్మన్లు పడకంటి రవీందర్, సారబు ఆంజనేయులు పాల్గొన్నారు. పాలకుర్తిలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎంపీఐ, మహాత్మ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్ ఆధ్వర్యంలో మహిళా కానిస్టేబుళ్లను ఘనంగా సన్మానించారు. అలాగే, ప్రభుత్వ దవాఖానలో డాక్టర్ సిద్ధార్థరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎస్సై ఎం లింగారెడ్డి, జెడ్పీ హెచ్ఎస్ హెచ్ఎం శోభరాణి, ఎన్ యాకయ్య, సోమిరెడ్డి పాల్గొన్నారు. బచ్చన్నపేటలోని సీహెచ్‌సీ, పీహెచ్‌సీ మహిళా వైద్య బృందాన్ని లయన్స్‌క్లబ్ ప్రతినిధులు చల్లా శ్రీనివాస్ రెడ్డి, గంగం సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పూర్ణచందర్, ఆజీం, ప్రతాప్‌రెడ్డి, అరవిందర్‌రెడ్డి, ముశిని రాజుగౌడ్, దూడల కనకయ్యగౌడ్ పాల్గొన్నారు. నర్మెటలోని పంచాయతీ కార్యాలయలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో ఎస్సై నైనాల నాగేశ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్, మహిళా కానిస్టేబుళ్లు, ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలో వైద్యాధికారి కమల్‌హాసన్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్ ఆధ్వర్యంలో, మండలంలోని కోమాల్ల ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం జాన్ సుందర్‌రావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పలువురు మహిళలకు శాలువా కప్పి సత్కరించారు. లయన్స్‌క్లబ్ సభ్యులు, మహిళలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. చిల్పూరు మండలంలోని చిన్నపెండ్యాల పంచాయతీలో మహిళా నాయకులు, ఉద్యోగులను పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీవో శ్రీపాద మధుసూదన్‌చారి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి ఉమా సమ్మయ్య, ఎఫ్ఏ నాగవల్లి కవిత, వీవోఏలు రాధిక, ఉమ, కవిత, అనిత, అంగన్‌వాడీ టీచర్లు రమ, రజిత, ఆశ వర్కర్లు, కారోబార్ ఇల్లందుల సారయ్య, సిబ్బంది పాల్గొన్నారు. కొడకండ్లలోని ఫంక్షన్‌హాల్‌లో పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. సంఘం మండల అధ్యక్షుడు గడ్డం చంద్రమౌళి, ఎంఈవో గ్రేస్ ఖాజీయా రాణీ, జడ్పీహెచ్ఎస్ మొండ్రాయి గెజిటెడ్ హెచ్ఎం నామిరెడ్డి అశోక్ రెడ్డి, బేతోజు శ్రీనివాసాచారి, వేణు, ఉపాధ్యాయులు రజిత, శ్రీవణ్య, రమాదేవి, తేజ వనజాత, విజయలక్ష్మి, కవిత, శ్వేత, మాధవి, జ్యోతి, ఉపనిత, మౌనిక పాల్గొన్నారు. జఫర్‌గఢ్‌లోని ఆర్యవైశ్య భవన్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల కర్ణాటక రాష్ట్రం శృంగేరి లో జరిగిన 701 భగవద్గీత శ్లోకాల పఠన పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి, రూ.21వేల నగదు బహుమతి సాధించిన దాంశెట్టి శ్రావ్యను మహిళలు ఘనంగా సన్మానించారు. అలాగే, మండలంలోని తిడుగు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కేశోజు రాధిక, మహిళా సంఘాల సీఏ గోపు లత, వీవో బోల్లం సంధ్య, మహిళా ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లను శాలువాలతో సన్మానించారు. అలాగే, పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుళ్లను పలువురు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

నర్మెటలో కేక్ కట్ చేస్తున్న ఎస్సై, మహిళలు

జఫర్‌గఢ్‌లో దాంశెట్టి శ్రావ్యను సన్మానిస్తున్న మహిళలు

కొడకండ్ల : మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పీఆర్‌టీయూటీఎస్ నాయకులు

పాలకుర్తి : పోలీస్‌స్టేషన్‌లో వేడుకలు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది, ఎంపీఐ గంట రవీందర్

రోడ్డుపై బావిని వెంటనే పూడ్చివేయాలి

రఘునాథపల్లి, మార్చి 8 : మండలంలోని నిడిగొండలో హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిలోని సర్వీస్ రోడ్డుకు ఆనుకొని ప్రమాదకరంగా ఉన్న బావిని వెంటనే పూడ్చివేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. శనివారం పార్టీ నాయకులతో కలిసి బావిని పరిశీలించారు. అనంతరం రాజు మాట్లాడుతూ నిడిగొండలో రోడ్డు పక్కన నిరుపయోగంగా ఉన్న వ్యవసాయ బావి ప్రమాదకరంగా మారిందన్నారు. హనుమకొండ నుంచి వేగంగా వచ్చే వాహనాలు అదుపుతప్పి బావిలో పడిపోయే అవకాశం ఉందన్నారు. దీనిపై గతంలో పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరగక ముందే అధికారులు బావిని పూడ్చాలని, లేకుంటే రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. లేకపోతే గ్రామ ప్రజలను సమీకరించి, ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, నాయకులు నామాల యాదగిరి, కడారి ఆంజనేయులు, గోపగోని వెంకటేశ్వర్లు, తూడి ఐలయ్య, బండారు యాదగిరి, లింగాల రవి, ఉరడి రాజు, మామిడాల సిద్ధులు, తోకల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బొంగు ఐలయ్య పాల్గొన్నారు.

బీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా కిషన్‌నాయక్

దేవరుప్పుల, మార్చి 8 : బంజారా హక్కుల పోరాట సమితి-లంబాడా ఐక్య తెలంగాణ జిల్లా అధ్యక్షుడిగా భూక్యా కిషన్‌నాయక్‌ను నియమించినట్లు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ మహేందర్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు భూక్యా వెంకట్ నాయక్ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడిని ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకట్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవిని ఇచ్చిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు జాటోత్ రాహుల్, గుగులోత్ నర్సింహ, లకావత్ నాగరాజు, జాటోత్ రాము, కున్సోత్ విజయ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితుడికి చేయూత

ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

లింగాలఘణపురం, మార్చి 8 : మండలంలోని గుమ్మడివెల్లి గ్రామానికి చెందిన ఆముడాల మల్లయ్య కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స చేసుకోలేని పరిస్థితితో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న వలంటీర్స్ అసోసియేషన్ సభ్యులు బాధితుడికి రూ. 14,500 ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

గోల్డ్‌మెడల్ అందుకుంటున్న గూడ శ్రీ చైతన్య

పాలకుర్తి, మార్చి 8 : మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన విద్యార్థిని గూడ శ్రీచైతన్య అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్, ప్రశంస పత్రాన్ని అందుకుంది. గ్రామానికి చెందిన గూడ రవీందర్-జయలక్ష్మి దంపతుల కుమార్తె చైతన్య మహబూబాబాద్ జిల్లాలోని గుమ్మడూరులోని ఎంజేపీ బాలికల పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. ఇటీవల ఖమ్మం జిల్లాలో జరిగిన జాతీయ స్థాయి కరాటే చాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించింది. ఈ మేరకు చైతన్యను గ్రామస్తులు, కుటుంబసభ్యులు అభినందించారు.

నేడు రైతులతో ధర్నా

బచ్చన్నపేట, మార్చి 8 : సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నందున ఆదివారం మండలంలోని రైతులతో కలిసి మండల కేంద్రంలో ధర్నా నిర్వహించనున్నట్లు సర్పంచ్‌ల పోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ వేసవి రాకముందే ఎండలు విపరీతంగా కొడుతున్నాయని, దీనికి తోడు సాగునీరు లేక భూగర్భ జలాలు అడుగంటి పోయి బోర్లు పోయడం లేదని పేర్కొన్నారు. దీంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే రైతుల పక్షాన ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికులకు గాయాలు

దేవరుప్పుల, మార్చి 8 : తాటిచెట్టు పైనుంచి పడి ఇద్దరు గీతకార్మికులకు తీవ్రగాయాలైన ఘటన శనివారం మండలంలో వేర్వేరు గ్రామాల్లో జరిగింది. గొల్లపల్లికి చెందిన గీత కార్మికుడు తీగల పరశురాములు ఉదయం కల్లు గీయడానికి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. చుట్టుపక్కల రైతులు గమనించి వెంటనే జనగామ ఏరియా దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లినట్లు గౌడ గీత కార్మిక సంఘం అధ్యక్షుడు జక్కి నర్సయ్య తెలిపారు. పరశురాములును ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తీగల సోమబయ్య, సుదర్శన్, తీగల సత్యనారాయణ పాల్గొన్నారు. అలాగే, పెదమడూరుకు చెందిన గీత కార్మికుడు గొడిశాల శ్రీనివాస్ సాయంత్రం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో మోకు జారి కింద పడ్డారు. తోటి గీతకార్మికులు అతడిని వెంటనే జనగామ ఏరియా దవాఖానకు తరలించగా వెన్నుపూస విరిగినట్లు వైద్యులు తెలిపారు. దీంతో మెరుగైన చికిత్స కోఎసం హైదరాబాద్‌కు తరలించినట్లు గీత కార్మిక సంఘం జిల్లా సభ్యుడు పరీదుల భాస్కర్, మండల అధ్యక్షుడు ఉప్పునూతుల అయోధ్య తెలిపారు. విషయం తెలిసిన కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్నె వెంకటమల్లయ్య బాధితుడిని పరామర్శించి, ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీసీఎస్ అధ్యక్షుడు కొడిశాల భిక్షపతి, పెదగోని శ్రీనివాస్, మామిండ్ల రమేశ్, కారుపోతుల నారాయణ, గైని నవీన్, పెద్ది రంజిత్, గొడిశాల యాదమ్మ పాల్గొన్నారు.

సీనియర్లను విస్మరిస్తున్న కడియం వర్గీయులు

జఫర్‌గఢ్, మార్చి 8 : మండలంలోని గ్రామాల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులను కడియం వర్గీయులు, కొత్తగా పార్టీలో చేరిన వారు పట్టించుకోవడం లేదని ఉప్పుగల్లు కాంగ్రెస్ నాయకులు శనివారం ఆరోపించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు వడ్లకొండ మధుకర్, బొందుగుల సాల్మోన్, కస్తూరి ఎల్లయ్య, గంగధారి సురేశ్ మాట్లాడుతూ ఈ నెల 16న నియోజకవర్గ కేంద్రం లో నిర్వహించే సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ సన్నాహక సమావేశాన్ని మండలం లోని ఉప్పుగల్లులో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేశారన్నారు. గ్రామంలో నిర్వహించిన సమావేశానికి స్థానిక సీనియర్ నాయకులకు సమాచారం ఇవ్వకుండా కేవలం కొత్తగా పార్టీలో చేరిన కడియం శ్రీహరి వర్గీయులనే పిలిచారని ఆరోపించారు. ఇదే విషయమై తాము ప్రశ్నిస్తే సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధిష్ఠానం దృష్టి సారించి, సీనియర్ నాయకులను విస్మరిస్తున్న కడియం వర్గీయులపై చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీ శ్రేణుల తీరు మారకుంటే గాంధీ భవన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు.

జనగామకు సర్వాయిపాపన్న పేరు పెట్టాలి

మాట్లాడుతున్న గౌడ ఐక్య సాధన సమితి నాయకులు

దేవరుప్పుల, మార్చి 8: జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, ఈ మేరకు ఈ నెల 21న కలెక్టరేట్ ఎదుట దీక్ష చేపట్టనున్నట్లు గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ అన్నారు. మండలకేంద్రంలో శనివారం జరిగిన సంఘం సమావేశంలో నారాయణ గౌడ్‌తో పాటు గీత కార్పొరేషన్ తొలి చైర్మన్ పల్లె రవికుమార్ హాజరై మాట్లాడారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చిన మేరకు జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద దీక్షకు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సమితి రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు బూడిద ప్రశాంత్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి బూడిద నరసయ్య, పాలకుర్తి నియోజకవర్గ నాయకులు బస్వ సోమనర్సయ్య, మొల్గూరి సోమనర్సయ్య పాల్గొన్నారు.

తరిగొప్పల యాదవ సంఘం ఎన్నిక

సుంకరి రవీందర్, అధ్యక్షుడు

తరిగొప్పుల, మార్చి 8 : మండల యాదవ సంఘాన్ని జిల్లా అధ్యక్షుడు తాటికొండ వెంకటేశ్ యాదవ్, ఉపాధ్యక్షుడు పరశురాం యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుంకరి రవీందర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రాజు, సారయ్య, అనిల్, రఘుపతి, రజినీకాంత్, శ్రీధర్, రాజు, మల్లేశం, బాలాజీ, మహేశ్, సారయ్య, నాగరాజు, సమ్మయ్య పాల్గొన్నారు.

వంద పడకల దవాఖాన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కడియం

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 8 :నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 16న సీఎం పర్యటన సందర్భంగా శనివారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏర్పాట్లు పరిశీలించారు. ముందుగా ఆర్టీసీ గ్రౌండ్స్‌లో వంద పడకల దవాఖాన నిర్మాణ స్థలాన్ని, సోషల్ వెల్ఫే